# నీ గుండె

# కొట్టుకోవడం



# ఆగిపోతే...?

మనిషి గుండె ఎంత ఆధారపడదగిన అవయవం! ప్రతి దినం, ఆదివారాలు, సెలవు దినాలతో సహా ఈ చిన్న ఇంజను ఆగకుండా పంపు చేస్తూనే ఉంటుంది. మనం నిద్ర పోతున్నప్పుడు కూడా.

వాతావరణం గురించి విసుక్కోదు, సెలవు కావాలని అడగదు. దానిని బాగా చూసుకుంటే బాగా పనిచేస్తుంది. పని, పరిస్థితులు వత్తిడి కలిగించేవిగా ఉన్నా అది పనిచేస్తూనే ఉంటుంది.

మనకు గుండె ఎంత అవసరమో! ఒక కన్ను గుడ్డి అయితే మరొకదానితో చూడవచ్చు. ఒక చెవి వినిపించకపోతే రెండవదానితో వినవచ్చు. ఒక కాలు పోతే కర్రల సాయంలో నడవచచ్చు. కాని గుండె మాత్రం ఒకటే.

## మనిషి జీవించి ఉండగా

రక్తాన్ని ప్రసరింపజేసే ఈ అంగం మన పిడికిలి అంత ఉంటుంది. అరకిలో కన్నా తక్కువ బరువుంటుంది. ఇది నిముషానికి 70 మార్లు కొట్టుకుంటుంది. అంటే గంటకి 4,200 సార్లు, రోజుకి 1,00,800 సార్లు, సంవత్సరానికి 3,67,92,000 సార్లు. 70 సంవత్సరాల వయసున్న మనిషి గుండె 2.5 బిలియన్లసార్లు కొట్టుకుందన్నమాట.

50 సంవత్సరాలలో గుండె ఉత్పత్తిచేసే శక్తితో ఒక యుద్ధ నౌకను నీటిలోనుండి పైకి లేపవచ్చు. సాధారణ జీవిత కాలంలో 3.3 సూపర్ టాంకర్లు నింపే రక్తాన్ని మనిషి గుండె పంపించ గలుగుతుంది.

గుండె మానవ దేహంలో 12,000 మైళ్ళ పొడవున రక్తనాళాల్లోకి రక్తాన్ని ప్రసరింపజేస్తుందని అంచనా. అంటే మద్రాసు నుండి లండన్ వరకూ, లేక భూగ్రహణంపై దాదాపు సగం దూరం.

మన రక్తాన్ని అస్తమానం ప్రసరింపజేస్తూ ఉండే ఈ అవయవం మన నిర్లక్షంవల్లా, దుర్వినియోగంవల్లా బలహీన పడే అవకాశం ఉన్నప్పటికీ సామాన్యంగా చాలా యేళ్ళపాటు ఇది మంచిసేవ జరిగింది చివరికి ఆగిపోతుంది. మనం మరణిస్తాము.

## మనం మరణించినప్పుడు

ఒక వ్యక్తిగతమైన ప్రాముఖ్యమైన ప్రశ్న. వచ్చే ఐదు నిమిషాలలో నీ గుండె ఆగిపోతే పరలోకానికి పోతావా, నరకానికి పోతావా?

ఈ మాటలు నిబ్బరంగా చెప్పగలవా? “అవును, నేను చనిపోతే పరలోకానికి వెళతానని నాకు తెలుసు. పశ్చాత్తాపంతో దేవుణ్ణి ఆశ్రయించాను. యేసుక్రీస్తును వ్యక్తిగతంగా నా రక్షకునిగా అంగీకరించాను. నా పాపాలకు పరిహారంగా కల్వరి సిలువపై ఆయన చిందించిన ప్రశస్థ రక్తంపై నమ్మకం ఉంచాను. అలా చేయడంలో దేవుని వరాన్ని పొందాను. అది శాశ్వత జీవం. కాబట్టి నేను మరణించాక పరలోకానికి పోతానని నాకు తెలుసు.” లేక నీవు చెప్పగలిగినది ఇదేనా, “ఏమో, నా గుండె ఆగిపోతే ఎక్కడికి పోతానో నాకు తెలియదు. ఖచ్చితంగా తెలుసుకోవాలని మాత్రం ఉంది.” అలాగైతే ఇది చదవండి.

“అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు” (రోమా 3:22) అని బైబిలు చెబుతున్నది. “అందరు” అనే మాటలో నీవూ నేనూ

కూడా ఉన్నాము. ఇందులో అందరూ ఉన్నారు. "క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను" (1కొరింథీ 15:3) అని బైబిలు చెబుతోంది. నీ పాపాలు, నా పాపాలూ.

## ఏమి చెయ్యాలి?

దేవుని రక్షణ అనే ఉచిత వరాన్ని పొందాలంటే యేసును వ్యక్తిగతంగా రక్షకునిగా అంగీకరించాలి. "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామము నందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" (యోహాను 1:12).

యేసుక్రీస్తును నీ రక్షకునిగా అంగీకరించడం ఎలా? నీ పాపాలు తీసివేయమని, ఆయన కోసం జీవించేలా సహాయం చేయమని కోరుతూ యేసుక్రీస్తును నీ జీవితంలోనికి ఆహ్వానించు. ఇప్పుడే అలా చెయ్యి. ఐదు నిమిషాలలో నీ గుండె ఆగిపోతే నిత్యత్వాన్ని నీవెక్కడ గడుపుతావో నీకు తెలుసు – పరలోకంలో!

– ఫ్రెడ్ కావెల్


క్రైస్తవ సత్య గ్రంథశాల
ప్యాడిసన్‌పేట, తెనాలి–522 201
Christian Truth Book Room, Paddisonpet, Tenali-522 201